
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 153 | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# మేము మీ సేవకులం

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన

## గ్రామాభివృద్ధిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేశారు

## పల్లె పండుగ--3.0 బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, ఉదయగిరి, సెప్టెంబర్ 29):**

ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, తాము ప్రజలకు సేవకులమే తప్ప పెత్తందార్లం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గం వరికుంటంపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రూ.11,085 కోట్ల విలువైన గ్రామీణ అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ--3.0లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,700 కోట్లతో 6 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనం చేశారు. అలాగే పాడి రైతుల కోసం రూ.300 కోట్లతో 22 వేల మినీ గోకులాలు నిర్మాణం, రూ.225 కోట్లతో 50 వేల ఎకరాల్లో ఉద్యాన తోటల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, రూ.110 కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పల్లెల్లో అభివద్ధి కార్యక్రమాలకు పల్లె పండుగ ద్వారా నాందీ పలుకుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్ వేస్తున్నామని... రోడ్ల ఏర్పాటుతో రాకపోకలు సాఫీగా సాగుతాయని... ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రూ. 50 వేల కోట్లతో అభివద్ధి పనులు ప్రారంభించామని... పల్లెల్లోనూ కనివినీ రీతిలో అభివద్ధి పనులు చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. ప్రజల కళ్లకు కనబడేలా అభివద్ధి చేస్తున్నామని... గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే అంశంపై దష్టి పెట్టామన్నారు. గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రెన్లను నిర్మిస్తున్నామని... ప్రతి ఒక్కరికీ ఇల్లు.. ఇంటి స్థలం, విద్యుత్, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసేలా కషి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్రకు గ్రామాలే నాందీ పలకాలని సూచించారు. చెత్త నుంచి సంపద సష్టించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని... పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు.. ఆర్థిక అసమానతలు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పల్లె పండుగ--3.0 కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో వివిధ అభివద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని కీలక ప్రకటనలు చేశారు. పెద్దిరెడ్డిపల్లె రిజర్వాయర్ కాల్వ పనులకు రూ.52 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్--1 నిర్మాణానికి అవసరమైన రూ.85 కోట్లు అందిస్తామని తెలిపారు. డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌కు అవసరమైన క్లియరెన్సులు మంజూరు - మిగతా 2లో

# ఉల్లి.. కిలో రూ.35

## అన్ని రైతు బజార్లలో అందుబాటులో ఉల్లి

## కుటుంబానికి నెలకు 2 కేజీలు

## మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడి



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 29)**

రాష్ట్రంలో ఉల్లిపాయల ధరల పెరుగుదల నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నేటి నుంచి రైతు బజార్ల ద్వారా కేజీ ఉల్లిపాయలను రూ.35కే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలి దశలో విజయవాడ నగరంలోని అన్ని రైతు బజార్లలో సబ్సిడీ ధరకు ఉల్లిపాయల విక్రయాలను ప్రారంభిస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ఆధారంగా ప్రతి కుటుంబానికి నెలకు 2 కేజీల చొప్పున, కేజీ రూ.35 ధరకు ఉల్లిపాయలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్ పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రులు తెలిపారు. ఉల్లిపాయల ధరల విషయంలో కూడా ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో సబ్సిడీ ధరకు విక్రయాలు చేపడుతున్నట్లు వివరించారు. విజయవాడలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే స్పందన, డిమాండ్‌ను బట్టి తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు బజార్లకు విస్తరించి, సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ కోరారు.

# క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్న మంచో ఫెర్రర్

## తాడిపత్రిలో రూరల్ క్రికెట్ టాలెంట్ కు విశేష స్పందన

## ఆర్‌డిటి క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి












# డీహెచ్‌గా వెంకటరమణ

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 29):**

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్) ఇంఛార్జి సంచాలకులుగా డాక్టర్ వెంకట రమణ నియమించాలని ప్రభుత్వ నిర్ణయించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం తెలిపిన ఆమోదం మేరకు వెంకటరమణ డీహెచ్ గా అధికార బాధ్యతలు స్వీకరించనున్నారు. గత 33 నెలల నుంచి డీహెచ్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గా సేవలు అందించిన డాక్టర్ కె. పద్మావతి బుధవారం పదవీ విరమణ చేయనున్నారు. అడిషనల్ డైరెక్టర్ (ఎన్‌ఎల్ ఈపీ) హోదాలో పద్మావతి డీహెచ్ ఇంచార్జిగా వ్యవహరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ఆమె 37 ఏళ్ల పాటు వివిధ స్థాయుల్లో పని చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్...



ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లకు విద్యుత్ కనెక్షన్లను కేటగిరీ--2 నుంచి కేటగిరీ--3కు మార్పు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల నిర్వహణలో విద్యుత్ చార్జీల భారం తగ్గేలా కేటగిరీ మార్పు చేయడం వల్ల నిర్వాహకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఇందుకు సహకరించినందుకు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు, చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ పై యు. పి. ఎచ్. సిలో ఉన్నా ప్రజలకు అవగాహన.




**అంకుశం న్యూస్ రాయదుర్గం సెప్టెంబర్ 29** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనల మేరకు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ మరియు డాక్టర్ భవ్య ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడున్న ప్రజల కు హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది, ఎలా సంక్రమించదు, హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, ఏఆర్టీ మందుల కేంద్రాలు, చికిత్సలో గోప్యత వంటి అంశాలను వివరించారు. అలాగే హెచ్ఐవి పట్ల సమాజంలో ఉన్న అపోహలు, వివక్షతను నివారించాల్సిన అవసరం, డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, సుఖవ్యాధులు, టీబీ మరియు హెచ్ఐవి చికిత్సకు సంబంధించిన విషయాలను వివరించాము. అవసరమైన సమాచారం, సలహాలు మరియు సేవల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097ను వినియోగించుకోవాలని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ చట్టం--2017లోని ముఖ్యమైన అంశాలపై కూడా అవగాహన కల్పించారు. హెచ్ఐవి పట్ల భయం, అపోహలకు తావివ్వకుండా తమ సందేహాలను ప్రజలు , ఆరోగ్య సిబ్బంది మరియు విశ్వసనీయ వ్యక్తులతో ధైర్యంగా చర్చించుకోవాలని ప్రజలకు సూచించారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి గౌరవం మరియు సహకారం అందించాలని తెలియజేశారు. చివరిగా ప్రజలకు పాంప్లెట్స్ డిస్ట్రిబ్యూషన్ మరి యూత్ కు క్యూఆర్ కోడ్ అస్సెస్మెంట్ చేయించడం అలానే దగ్గరలో ఉన్నా ఐసీటీసీ ఉచిత సర్వీస్ లు వినియోగించుకోండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, డాక్టర్ భవ్య, ఏ. ఎన్. ఎమ్. నాగమణి,ఔట్రీచ్ వర్కర్లు కె సుధా, ఎమ్ సుధా,ఎచ్. మంగళమ్మ ,ఇందిరమ్మ,జే లక్ష్మి ,జే భారతమ్మ,సి.ఎస్. సి. 2.ఓ శివన్న, పీర్ ఎడ్యుకేటర్లు, యు. పి. ఎచ్. సి, స్టాఫ్,ప్రజలు పాల్గొన్నారు.

## విజయనగర లా కాలేజ్‌లో "యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహణ..

: పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 29 :** అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న విజయనగర లా కాలేజ్‌లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, లా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ న్యాయ విద్య అనేది కేవలం ఒక వృత్తికి సంబంధించిన విద్య మాత్రమే కాదని, సమాజంలో న్యాయం, ధర్మం, రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతను ప్రతి న్యాయ విద్యార్థికి అందించే గొప్ప విద్య అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్య, ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గౌరవ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుసంధానం వంటి అంశాలకు ప్రాధాన్యత లభిస్తోందని, యువతలో ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన అవకాశాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, న్యాయ రంగంలో వృత్తిపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. వివిధ కేస్ స్టడీల ద్వారా న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని, తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయడంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ కళాశాల నుంచి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఉండటం అభినందనీయం. జూనియర్ న్యాయవాదులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, విద్యార్థులను న్యాయ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచారి, సీనియర్ అడ్వకేట్ నరసింహులు, సీనియర్ లెక్చరర్ హరి, అధ్యాపకులు మరియు లా విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయాలి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్...




**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 29** గుజరాత్ తరహాలో ప్రతి ఇంట్లో ఒక చిన్న తరహాలో. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో గల అలెగ్జాండర్ హోటల్ నందు నిర్వహించిన చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల వృద్ధి వర్క్‌షాప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ. అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి యువతకు ఉపాధి లభించాలన్నా, అభివృద్ధి చెందాలన్నా పారిశ్రామిక ప్రగతి చాలా అవసరమని స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంట్లోనూ పనులు చేసుకుంటూనే ఒక చిన్న తరహా పరిశ్రమను నడుపుతుంటారని, అలాంటి సరికొత్త పారిశ్రామిక వ్యవస్థ అనంతపురం జిల్లాలో కూడా రావాలని ఆకాంక్షించారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికీ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉండాలనే ఉద్దేశంతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, హైటెక్ సిటీని నిర్మించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే విజన్‌తో ప్రతి ఇంటి నుంచి ఒక ఇంటర్‌ప్రెన్యూర్ రావాలన్నదే సీఎం చంద్రబాబు ముఖ్య లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అనంతపురం నగరంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా ఎం.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేశామని. ఈ పనులు దాదాపు పూర్తయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇక్కడ పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వ పరంగా రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. విద్యుత్ కనెక్షన్లు, ఇతర వసతుల విషయంలో ఎం.ఎస్.ఎం.ఈలతో పాటు మీడియం స్కేల్, లార్జ్ స్కేల్ పరిశ్రమలకు కూడా సబ్సిడీలు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయాలని, వారికి ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు, ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది.

## మేము మీ సేవకులం

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని, సీబీజీ ప్లాంట్‌కు నిరంతర విద్యుత్ సరఫరాకు సహకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. సోమశిల డ్యామ్ భద్రతకు అవసరమైన నిధులు సమకూరుస్తామని వెల్లడించారు. క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీకి నిధులను సమకూర్చడంతోపాటు... వింజమూరు ప్రాంత పరిధిలో తాగు, సాగునీటి అవసరాల కోసం రాజవోలు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. కనిగిరి ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి.. బీటే రోడ్ల పునర్నిర్మాణానికి వీబీజీ రామ్‌జీ గ్రాంట్ అందిస్తామని చెప్పారు. కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఓలేటివారిపాలెం, గూడూరు, లింగసముద్రం మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కనిగిరి--బల్లిపల్లె వద్ద ట్రిపుల్‌ఐటీ ఏర్పాటుకు సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం కాకొల్లువారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ శ్రమదానం చేశారు. 'వీబీ జీ రాంజీ' శ్రామికుల వద్దకు వెళ్లి పొలాల మధ్య డొంక రోడ్డు పనులను ప్రారంభించారు. కాలినడకన పల్లెపండుగ అభివద్ధి పనుల పరిశీలనించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద 'వీబీ జీ రాంజీ' శ్రామికులతో కలసి సీఎం, డిప్యూటీ సీఎం, మాధవ్ గ్రూప్ ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నారాయణ, ఆనం రామ్ నారాయణ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్న మంచో ఫెర్రర్

**అంకుశం ప్రతినిధితాడిపత్రి సెప్టెంబర్ 29**



జిల్లా నుంచి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగాగ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులను క్రికెటర్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నఅనంతపురం జిల్లాకు ఆర్డిటి ఒక వరం లాంటిది అని నిత్యం క్రీడారంగ అభివృద్ధి కోసం ఆర్డిటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్ విశేషంగా కృషి చేస్తున్నారని ఎందరో రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడంలో ఆర్డిటి పాత్ర ఎనలేనిదని తాడిపత్రి మాజీ శాసనసభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు తాడిపత్రి పట్టణంలో ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం మంగళవారం జూనియర్ కాలేజ్ మైదానం నందు ప్రారంభమైంది జిల్లావ్యాప్తంగా క్రికెట్ క్రీడాకారుల అన్వేషణలో భాగంగా క్రికెట్ టాలెంట్ హంట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షతన తాడిపత్రి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు... ఈ సందర్భంగా జెన్ ఆల్ఫా (18 సంవత్సరాల్లోపు యువకులు) పెద్ద ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు... ఒలంపిక్స్, ఆసియా గేమ్స్ లలో మన భారతదేశం పేలవమైన ప్రదర్శన తనను ఎంతగానో బాధిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు... ఆర్ డిటి సంస్థ తరహాలో దేశవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి క్రీడా రంగానికి తగిన ప్రోత్సాహం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని జెసి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు... అనంతరం ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడాకారుడైన జేసీ ప్రభాకర్ రెడ్డి జిల్లాలో క్రీడాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తూ వస్తుండడం అభినందనీయమని ఆయన అన్నారు... జేసీ అస్మిత్ రెడ్డి, పవన్ రెడ్డి లతో తనకు చిరకాలంగా మంచి సంబంధాలు ఉన్నాయని క్రీడాకారులకు వివరించారు...ఫెర్రర్ తనపై ఉంచిన బృహత్తర బాధ్యతను శక్తి వంచన లేకుండా విజయవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు... సీనియర్ క్రికెట్ క్రీడాకారులు కందన్ తనవంతుగా చల్లటి తాగునీటినిఏ క్రీడాకారులకు అందించారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఆర్డిటి క్రికెట్ టాలెంట్ హంట్ ను విజయవంతం చేసిన తాడిపత్రి ఇంచార్జ్ కృష్ణారెడ్డిని పలువురు అభినందించారు... ఏకంగా 300 మంది క్రీడాకారులు టాలెంట్ హంట్ లో పాల్గొనడం విశేషం... ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రహీం, సీనియర్ క్రీడాకారులు సుధీర్ రెడ్డి, సాయి వినయ్, పీఈటి హాజీవలి, కుళ్లాయప్ప లతోపాటు పెద్ద సంఖ్యలో సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు..

## వంగవీటి రంగా విగ్రహం తొలగింపు సమంజసం కాదు-ఎమ్మెల్సీ తోట

ప్రజల మనోభావాలతో ఆటలాడవద్దు

తొలగింపుకు గల కారణాలను అధికారులు ప్రజలకు వెల్లడించాలి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** ఉండ్రాజవరం గ్రామంలో వంగవీటి మోహన రంగా విగ్రహం తొలగించిన ఘటనపై రాష్ట్ర కోఆర్డినేట్ కమిటీ చైర్మన్, పీఏసీ సభ్యులు, మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహం తొలగింపునకు దారితీసిన పరిస్థితులు, కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించాలని ఆయన కోరారు. ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశాల్లో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వంగవీటి మోహన రంగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడని త్రిమూర్తులు పేర్కొన్నారు. విగ్రహాల ఏర్పాటు, తొలగింపు వంటి అంశాల్లో చట్టబద్ధమైన విధానాలను పాటిస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉండ్రాజవరంలో చోటుచేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించడం ద్వారా ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని అన్నారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలను నిర్లక్ష్యంగా నిర్వహించడం వల్ల అనవసర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని కోరారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని త్రిమూర్తులు సూచించారు. అన్ని వర్గాల ప్రజలు సంయమనంతో వ్యవహరిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## ఓటర్ల జాబితాల డీ-నోవో తయారీ ప్రక్రియను ప్రారంభించిన మండపేటలో మున్సిపల్ అధికారులు

**ఉపాధ్యాయ ఓటర్ల జాబితా డీ-నోవో ప్రక్రియకు నోటీసు ప్రచురణ**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాల డీ-నోవో తయారీ ప్రక్రియను మండపేటలో మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన షెడ్యూల్, మార్గదర్శకాల మేరకు 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ ఓటర్ల నమోదు నియమావళి-1960లోని 31(1) నిబంధన ప్రకారం జారీ చేసిన నోటీసును మండపేట పురపాలక సంఘం కార్యాలయ నోటీసు బోర్డుపై సోమవారం ప్రచురించారు. పురపాలక సంఘం కమిషనర్ టి.వి. రంగారావు, టౌన్ ప్లానింగ్ అధికారి కె. శ్రీరమ్య, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది సమక్షంలో ఈ నోటీసును ప్రదర్శించారు. తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి కొత్తగా ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియలో భాగంగానే ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## జాతీయ స్థాయి క్రీడాకారునికి ఆర్థిక సహాయం చేసిన మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి



**అంకుశం న్యూస్, బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ : 29** ఈ రోజు శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలోనీ జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ టోర్నమెంట్ నందు అత్యంత ప్రతిభ కనబరిచి నవంబర్ నెలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జూనియర్ షూటింగ్ బాల్ జాతీయ స్థాయి టోర్నమెంట్ కు సెలెక్ట్ అయినా చంద్ర కుమారుడు రుషిందర్ కి, ఖర్చుల నిమ్మితం రూ.10000/- రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి. ఈ కార్యక్రమంలో సిద్దరాంపురం హై స్కూల్ హెచ్ఎం నీరజ, పిడి గట్టు నాగరాజు, ఉపాధ్యాయ బృందం నాగేంద్రప్రసాద్, కోటప్ప, బాలకృష్ణ, సాగునీటి సంఘము చైర్మన్ పెద్ద శివయ్య,స్కూల్ కమిటీ చైర్మన్ గోవర్ధన్, ముని,తదితరులు పాల్గొన్నారు.

## మద్యశీ దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 29** ఈ రోజు అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్.కె.డి.వి. ప్రసాద్ గారు, శ్రీ సత్య సాయి జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ బి.నరసింహులు గార్ల ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెన్యువల్ కాని ఆరు (06) మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానము మేరకు ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ నందు లైసెన్సదారులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది.అలాగే గెజిట్ నెంబర్ 05 - ధర్మవరం మున్సిపాలిటీ, 12 - ధర్మవరం రూరల్, 13 - బత్తలపల్లి మండలం,16- తాడిమర్రి మండలం మరియు 17,18 ముదిగుబ్బ మండలం నందు మొత్తం -06 మద్యం దుకాణాలకు అక్టోబర్ నెల 01 తేది మధ్య రాత్రి అనగా గురువారం వరకు జిల్లా గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడమైనది. కావున ఆసక్తి ఉన్న వారు ప్రత్యక్షంగా ఎక్సైజ్ స్టేషన్ నందు, లేదా ఆన్లైన్ ద్వారా గాని దరఖాస్తు చేయనుకోగలరు, అలాగే అక్టోబర్ 05 తేది న గౌరవ జిల్లా కలెక్టర్ గారి చేత లక్కీ డ్రా తీయబడునని ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి పేర్కొనడమైనది.

# విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ చొరవ

## బాలికల పాఠశాలలో కొత్త యూరిన్ టాయిలెట్లు, లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి చర్యలు



**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబరు 29** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులు స్వయంగా తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన మంత్రి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని తన సిబ్బందిని మరియు అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు 25న ధర్మవరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్న సందర్భంగా పాఠశాల విద్యార్థినులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో యూరిన్ టాయిలెట్లు, ఇండివిద్యువల్ లెట్రిన్ పిట్స్ పాతవి కావడంతో సరిగా వినియోగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినులు మంత్రికి వివరించారు. అదేవిధంగా పాఠశాల ఎదురుగా వాహనాలు వేగంగా వెళుతుండటంతో విద్యార్థినుల భద్రత దృష్ట్యా రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థినుల సమస్యలను సానుకూలంగా పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, పాఠశాలలో అవసరమైన కొత్త యూరిన్ టాయిలెట్లు, ఇండివిద్యువల్ లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల ఎదుట స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమనతో కలిసి పాఠశాలలోని పాత యూరిన్ టాయిలెట్లు, ఇండివిద్యువల్ లెట్రిన్ పిట్స్‌ను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వసతుల పరిస్థితి, విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అవసరాలకు అనుగుణంగా కొత్త యూరిన్ టాయిలెట్లు, ఇండివిద్యువల్ లెట్రిన్ పిట్స్ నిర్మాణానికి అవసరమైన పనులను త్వరితగతిన చేపట్టేందుకు కాంట్రాక్టర్‌తో చర్చించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో సమన్వయం చేసుకుని అవసరమైన నిర్మాణ పనులను గుర్తించి, వాటికి సంబంధించిన అంచనా వ్యయాన్ని (ఎస్టిమేషన్) త్వరగా సిద్ధం చేసి అందించాలని కాంట్రాక్టర్‌ను హరీష్ బాబు కోరారు. ఎస్టిమేషన్ అందిన వెంటనే నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఎదురుగా రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని హరీష్ బాబు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల వద్ద విద్యార్థినుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించేలా అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు తమ సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించడంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు.

## కోట్ల రూపాయలతో అభివృద్ధి పలు పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సుభాష్

గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

సచివాలయం, సీసీ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ భవనాలతో గ్రామాలకు కొత్త రూపు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 29:** రామచంద్రపురం రూరల్ మండలంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.1.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించి, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పారు. తోటపేట గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన స్వర్ణ గ్రామం (సచివాలయ భవనాన్ని) మంత్రి సుభాష్ ప్రారంభించారు. గ్రామస్థులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువగా, సులభంగా అందేలా సచివాలయ వ్యవస్థ పనిచేయాలని మంత్రి సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, గ్రామస్థాయిలోనే ప్రభుత్వ సేవలు అందేలా సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వెల్ల గ్రామంలో రూ.50 లక్షల అంచనా విలువతో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టు పనులకు మంత్రి సుభాష్ ప్రారంభించారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు బాగుంటేనే అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నాం. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను వేగంగా పూర్తి చేసారని మంత్రి వెల్లడించారు. వేగయమ్మపేట గ్రామంలో రూ.27.85 లక్షల అంచనా వ్యయంతో 13 కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి ప్రవాహం కారణంగా ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు కల్వర్టుల నిర్మాణం చేపట్టిన్నట్లు తెలిపారు.మాలపాడు, తోటపేట గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను ఆధునికరించి ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షలతో పునర్నిర్మించిన భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ చిన్నారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్య, పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు కోసం చేసే ప్రతి పని ముఖ్యమే. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. గ్రామాల్లో అవసరమైన చోట మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తాం అని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం రూరల్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఎంపీడీవో పద్మజ్యోతి, ఏఈ యేసురత్నం, కూటమి పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పరిటాల శ్రీ రామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 29** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారిని ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పాఠశాల కమిటీల ఎన్నిక పూర్తి: రాప్తాడు హైస్కూల్ చైర్మన్‌గా చిత్ర ఆదినారాయణ, వైస్ చైర్మన్‌గా గౌసియా



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 29** ప్రభుత్వ ఆదేశాల మేరకు రాప్తాడు మండలంలోని 37 పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తయ్యాయి. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియను ఎంతో పారదర్శకంగా నిర్వహించారు.

?ఈ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రం రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా చిట్రా ఆదినారాయణ, వైస్ చైర్మన్‌గా గౌసియా ఎన్నికయ్యారు. మండల వ్యాప్తంగా ఉన్న మిగతా పాఠశాలల్లోనూ కమిటీ సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్లను ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్నుకున్నారు. ?నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు సభ్యులను పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఘనంగా అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి నూతన కమిటీలు ప్రత్యేక కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## గూడ్స్ షెడ్ కాలనీలో ప్రధాన రహదారి సమస్య....

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 29**



ధర్మవరం గూడ్స్ షెడ్ కొట్టాల ప్రజలు తమకు 40 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు.... ఏపీ చేనేత కార్మిక సంఘం గూడ్స్ షెడ్ కాలనీలో ప్రధాన రహదారి ఏర్పాటు చేయాలని మున్సిపల్ డి ఈ సాయి కృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ, చేనేత జిల్లా నాయకులు ఎస్హెచ్ భాష మాట్లాడుతూ గూడ్స్ షెడ్ కాలనీ లో ప్రజలు దాదాపుగా 40 సంవత్సరాలు గా నివాసం ఉన్నారని ,అప్పటినుంచి అధికారులకు ,అధికార పార్టీ నాయకులకు కాలనీలో ప్రధాన రహదారి ఏర్పాటు చేయాలని ఆందోళనలు, వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం దక్కలేదని ,వర్షాకాలంలో కాలనీలో వృద్ధులు, వికలాంగులు ,చిన్నపిల్లలు, గర్భవతులు , నడవడం చాలా ఇబ్బందికరంగా ఉన్నదని కాలనీలో రోడ్లు ,కాలువలు నిర్మించాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ధర్మవరం పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించడం జరిగినదని , వెనుకబడిన కాలనీలలో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని ఈ సందర్భంగా పూర్తి చేయాలని డి ఈ గారికి విన్నవించడం జరిగినది. మున్సిపల్ డిఈ సాయి కృష్ణ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధర్మవరం పట్టణ అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ తో ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

## అక్రమ ఇసుక తరలింపు టిప్పర్ స్వాధీనం



శింగనమల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 29 మండల పరిధిలోని నాయనపల్లి క్రాసింగ్ వద్ద అక్రమ ఇసుక తరలిస్తున్న పోలీసులు పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి టిప్పర్‌ను అదుపులోకి తీసుకున్నారు. టిప్పర్‌ను శింగనమల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఎస్ఐ ప్రసాద్ స్పష్టం చేశారు.

## నల్లమాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ కమిటీ చైర్మన్ గా టి.పద్మ,వైస్ చైర్మన్ గా మహాలక్ష్మిల ఏకగ్రీవం



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:29:** పుట్టపర్తి నియోజకవర్గం,నల్లమాడ మండల కేంద్రంలోని స్కూల్ కమిటీ లు చైర్మన్లు,వైస్ వైస్ చైర్మన్లు తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు ఏకగ్రీవం జరిగాయి,నల్లమాడ మండల కేంద్రంలోని జడ్పీ పి హెచ్ ఎస్ స్కూల్ లో చైర్మన్గా టి.పద్మ,వైస్ చైర్మన్ గా మహాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,వారితో చైర్మన్,వైస్ చైర్మన్ లతో హెచ్ఎం భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ లను తెలుగుదేశం నాయకులు సన్మానం చేయడం జరిగినది,అలాగే హెచ్ఎం భాస్కర్ రెడ్డిని,పాత చైర్మన్ వైస్ చైర్మన్లను కూడా తాజా చైర్మన్ వైస్ ఛైర్మన్ లు ఘనంగా సన్మానించారు,సందర్భంగా తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి గ్రామాలు పట్టుకొమ్మలని నారా లోకేశ్ బాబు విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత స్కూల్లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించి నాణ్యమైన భోజనము పుస్తకాలు,బ్యాగులు ,దుస్తులు,లాప్టాప్ లు, పంపిణీ చేయడం జరిగినది,ప్రభుత్వం తల్లులు ఖాతాలో తల్లికి వందనం 15000 రూపాయలు అందజేయడం,రాష్ట్రవ్యాప్తంగా స్కూల్లో కొత్త విద్యార్థులు అధిక శాతం చేరడం చాలా సంతోషకరమని,అలాగే మండల వ్యాప్తంగా ఉన్న స్కూలు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్ లు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని ఈ ఏకగ్రీవానికి మద్దతు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,తెలుగుదేశం మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,మైలే రామచంద్ర,పఠాన్ బాబావాలి,అరవింద్ బాబు,రషీద్ ఖాన్,డి కేశవ,జయప్ప,చంద్ర, డీలర్లు శివారెడ్డి,ఎంశంకర,పి ప్రకాష్,తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:29:** తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి పంచాయతీ కాయలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పెద్ద మల్లేష్,చిన్న మల్లేష్‌లను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు.ఇటీవల ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పెద్ద మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న చిన్న మల్లేష్ గారిని కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.అనారోగ్యంతో ఉన్న వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మేడ శంకర,మండల కమిటీ నాయకులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ రైతు సేవ కేంద్రాన్ని సందర్శించిన సత్య సాయి జిల్లా ఎలినినో స్పెషల్ ఆఫీసర్



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:29 :** శ్రీ సత్యసాయి జిల్లా కు సంబంధించిన ఎలినినో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి లత డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నల్లమాడ గ్రామ రైతు సేవ కేంద్రశీ సందర్శించి,తర్వాత రైతు యొక్క పంట పొలాలను చూడడం జరిగినది.ఇందులో భాగంగా 80 శాతం సబ్సిడీ తో ఉలవ విత్తన పంపిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. దీనిలో భాగంగా నల్లమాడ గ్రామ రైతులు పంటల సాగు వివరాలను,పంట పరిస్థితుల రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగినది. పశువుల మేత కొరకు జొన్న ఇవ్వాలని సంబంధించిన పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు,అలాగే వ్యవసాయ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలు మరియు ఈ పంట నమోదు కార్యక్రమం గురించి సంబంధించిన అధికారులతో చర్చించడం జరిగినది,ఎ లి ని నో ప్రభావం నుంచి రైతులు తక్కువ కాలం పరిమితి అయిన వంటి చిరు ధాన్య పంటలు జొన్నలు,ఉలువలు,పెసులు పంటలు సాగు చేసుకోవాలని రైతులను సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య,వ్యవసాయ సహాయ సంచలకులు సనావుల్లా,మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్,రైతు సేవ కేంద్ర సిబ్బంది రాధమ్మ,వ్యవసాయ విస్తీర్ణ అధికారి రంగాచారి,రైతు మైలే రామచంద్ర,మండల కన్వీనర్ మైలే శంకర, నాగభూషణ్,మహిళ రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# మాదకద్రవ్య రహితంగా మార్చడమే లక్ష్యం





**డ్రగ్స్ నివారణకు సమగ్ర కార్యాచరణ**

**ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి**

**డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు మౌనం వీడండి 1972కు కాల్ చేయండి**

**'ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి, సెప్టెంబర్ 29:** శ్రీ సత్యసాయి జిల్లాను మాదకద్రవ్య రహిత (డ్రగ్ ఫ్రీ) జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు మాదకద్రవ్యాల నివారణ, అవగాహన, సమన్వయ చర్యలపై నిర్వహించిన ఈగల్ కార్యాచరణ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఈగల్ విభాగానికి చెందిన 1972 టోల్ ఫ్రీ నంబర్ ను ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా బ్యానర్లు, కరపత్రాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రచారం చేయాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ త్రిశూల్' ద్వారా మాదకద్రవ్యాల విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. డ్రగ్స్ రవాణా, మహిళలపై నేరాలు, రహదారి భద్రత (రోడ్ సేఫ్టీ) వంటి అంశాలపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, జిల్లాలోని డీ-అడిక్షన్ సెంటర్‌ల ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి అడుగుపెట్టిన యువకుల వివరాలను అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి వృత్తుల్లో ఉన్నారు, వారి ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలపై ఈగల్ సిబ్బందితో చర్చించి, తగిన సూచనలు చేశారు. పునరావాసం పొందిన యువకులు మళ్లీ డ్రగ్స్ బారిన పడకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి మరియు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'ఆపరేషన్ త్రిశూల్' ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలెక్టరేట్ వేదికగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఈగల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 29** విద్యుత్ మీటర్ రీడర్స్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ ను నమ్ముకొని గత 15 నుండి 20 సంవత్సరాలకు పైబడి విద్యుత్ సంస్థను నమ్ముకుని, జిల్లాలో అత్యంత నిబద్ధతతో విద్యుత్ మీటర్ రీడర్స్ గా విధులు నిర్వహిస్తున్నాము. అయితే, ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్లు మాకు సకాలంలో జీతాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి కుమార్ మరియు ఏఐటియుసి నాయకులు ఎర్రం శెట్టి రమణ మీటర్ రీడర్స్ అధ్యక్షులు రెడ్డి వారి కిరణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు దస్తగిరి,జగదీష్,రమేష్ బాబు, శివానంద,తదితర మీటర్ రీడర్స్ అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....ఈ నెలతో కలిపి రెండు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయి సార్ యాజమాన్య ఒప్పందం (అగ్రిమెంట్) ప్రకారం టౌన్ పరిధిలో ప్రతి సర్వీసుకు అర్బన్ పరిధిలో రూ.3.63 చెల్లించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ మాకు కేవలం రూ.3.40 మాత్రమే ఇస్తున్నారు. అదేవిధంగా, రూరల్ (గ్రామీణ) పరిధిలో ప్రతి సర్వీస్కు రూ. 3.73 చెల్లించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ కేవలం రూ.3.55 మాత్రమే చెల్లిస్తూ మా శ్రమను దోపిడీ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి నెల 5,వ తారీఖు లోపు మీటర్ రీడర్లకు జీతాలు చెల్లించాల్సి ఉంది. కానీ గత రెండు నెలలుగా మాకు జీతాలు ఇవ్వలేదు. దీనిపై నిలదీసిన లేదా జీతాలు అడిగిన మీటర్ రీడర్లను విధుల నుండి తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరింపులకు గురిచేస్తున్నారు కచ్చితంగా ఇస్తామని చెప్పడంతో వినియోగదారులకు అంతరాయం కలగకుండా ఉండాలని సెప్టెంబర్ నెలకి సంబంధించి బిల్లింగ్ కూడా



కంప్లీట్ చేయడం జరిగింది అయినా ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. నవంబర్ 2024 నెలకు సంబంధించిన ఈ.పి.ఎఫ్. (జూఫీ) నిధులను నామమాత్రంగానే చెల్లించారు. దీని గురించి అధికారులను మరియు కాంట్రాక్టర్లను ప్రశ్నించగా, ఒకరిపై ఒకరు నెపం నెడుతున్నారు. ప్రస్తుతం ఈ.పి.ఎఫ్.కు సంబంధించిన బ్యాలెన్స్ సొమ్ము డిపార్ట్మెంట్ వద్దే నిలిచిపోయి ఉంది. మా కష్టాన్ని మరియు కుటుంబాల పరిస్థితిని గుర్తించి, మాకు రావలసిన పూర్తి వేతన బకాయిలను వెంటనే ఇప్పించాలని, ఒప్పందం ప్రకారం జీతాలు అందేలా చూడాలని కోరుకుంటున్నాం సార్ గత రెండు నెలల జీతాలు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 30 తారీకు లోపు చెల్లించకుంటే అక్టోబర్ ఒకటో తారీకు నుంచి ఎస్సీ ఆఫీస్ ముందర నిరసన కార్యక్రమం చెస్తామని తెలియజేస్తున్నామని విన్నవించుకుంటున్నాం సార్. మీరు మా మీద దయ ఉంచి పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని కోరుకుంటున్నాము.

# ఏ.ఆర్.ఎస్ రేకులకుంటలో ఘనంగా అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా..





**అనంతపురం, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 29** వ్యవసాయ శాఖ, ఆత్మ అనంతపురం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట ఆధ్వర్యంలో మంగళవారం ఏ.ఆర్.ఎస్ రేకులకుంటలో అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బల్ల పల్లవి, ఇతర ప్రజాప్రతినిధులు వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఆర్ఎస్ రేకులకుంట, కె.వి.కె రెడ్డి పల్లి కె.వి.కె కళ్యాణదుర్గం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మదనపల్లిలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 2 తేదీన మదనపల్లిలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో లక్ష కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ తో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. కరువు, వెనుకబడిన అనంతపురం జిల్లాను అభివృద్ధి బాటలో పయనించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కింద నిధులు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో శీతల గిడ్డంగులు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు అదేవిధంగా జిల్లాలోని పండ్ల తోటల్లో ఉత్పత్తి నాణ్యతను పెంచి రాయలసీమను గ్లోబల్ హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అగ్రి ఎక్స్పో కిసాన్ మేళలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రదర్శనశాలలు యంత్ర పరికారాలు, వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కంపెనీల ప్రదర్శనశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, ఏపిఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆత్మ పిడి విద్యావతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చందు సిటీ,ఐఓ లక్ష్మనాయక్, ఆయా శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, పాల్గొన్నారు.

## బండమీదపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైస్కూల్ కమిటీ చైర్మన్‌గా జి.లావణ్య, వైస్ చైర్మన్‌గా ఎం.లక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక...



**అంకుశం న్యూస్,శింగనమల, సెప్టెంబర్:29** శింగనమల మండలం బండమీదపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో హైస్కూల్ కమిటీ చైర్మన్‌గా జి.లావణ్య, భర్త జి.రామాంజనేయులు, వైస్ చైర్మన్‌గా ఎం.లక్ష్మి, భర్త ఓబుల్‌పతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ జి.లావణ్య, వైస్ చైర్మన్ ఎం.లక్ష్మికి బడమీద పల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## 2వ రోజు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 29 :** అనంతపురంలోని రాంనగర్‌లోని ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ప్రతి సమస్యను సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 29** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అభివృద్ధి పనులను వేగవంతం చేసిందని డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు తెలిపారు. మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వీబిజీ రాంజీ పథకం కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో కాంక్రీట్ రోడ్డు, కల్వర్ట్ నిర్మాణ పనులకు రూ.15 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. ?వారు మాట్లాడుతూ కాంక్రీట్ రోడ్డు, కల్వర్ట్ నిర్మాణంతో గ్రామంలో డ్రైనేజీ సమస్యలు తీరడమే కాకుండా రాకపోకల ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. ?ఈ కార్యక్రమంలో టి.డి.పి మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, మాజీ ఎంపీటీసీలు సాయి, జాఫర్, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, నాయకులు గంగలకుంట కిష్ట, పుల్లలరేవు అక్కులప్ప, కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఉజ్జినేశ్వర్, డీలర్ మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధన్వశీతరీ ఆలయం లో ప్రత్యేక పూజలు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 29** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం లక్ష్మీ చెన్నకేశవపురం నందు శ్రీ ధన్వంతరి వైద్య నారాయణ స్వామి దేవాలయం నందు ప్రతిష్ఠ అనంతరం 41రోజు "మండల పూజ కార్యక్రమం" మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు పురోహితుల నడుమ గణపతి పూజ, లక్ష్మీ పుజ, నవగ్రహ పూజలు,స్వామి వారికి అభిషేకం, హోమాలు, మహా మంగళ హారతి మొదలగు పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని అనేక మంది భక్తులు భార్య భర్తలు (దంపతులు) కలసి 41రోజు నియమ నిష్టలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో హోమము నందు పాల్గొన్నారు.భక్తులు కర్ణాటక, సూరత్ నుండి రావడం విశేషం ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వికరించి స్వామి వారి కృపకు పాత్రులు కావడం జరిగింది. ఇందుకుగాను ఆలయ అభివృద్ధి కమిటీ హర్షం తెలియజేసారులి.